నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
బుధవారం 27, మార్చి 2024 పేజీలు - 8

# పోటీ పరీక్షల ఉచిత శిక్షణ

## ఎస్సీ అభ్యర్థులకు మాత్రమే

## ఈ నెల 28న స్పాట్ అడ్మీషన్లు

*నల్గొండ జిల్లా బ్యూరో*

గ్రూప్ 1,2,3,4, బ్యాంకింగ్, ఆర్.ఆర్.బి. ఎస్ఎస్‌సి, రాష్ట్ర స్థాయి, కేంద్ర స్థాయి ఉద్యోగాల కొరకు ఫౌండేషన్ కోర్సు ద్వారా 3 నెలల పాటు ఉచిత వసతి, శిక్షణ అందచేస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి ఎల్. శ్రీనివాస్ తెలిపారు. ఇందుకోసం ఈ నెల 28న నల్గొండ పట్టణంలో గల విశ్వదీప్ విద్యాపీట్ హైస్కూల్‌లో స్పాట్ అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు తెలిపారు. అభ్యర్థులు డిగ్రీలో వచ్చిన మార్కుల మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తామని తెలిపారు. సెల క్ట్ అయిన అభ్యర్థులకు రెసిడెన్షియల్‌తో కూడిన శిక్షణ ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు 8465035932, 9010895239 సంప్రదించాలని తెలిపారు. గతంలో ఎస్సీ స్టడీ సర్కిల్లో శిక్షణ పొందిన వారు అర్హులు కారు.

# నల్గొండ జిల్లాలో తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకుంటున్నాం

## జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన






*నల్గొండ జిల్లా బ్యూరో*

గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాలలో తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ఎప్పిటికప్పుడు సమీక్షిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు. నల్గొండ జిల్లాలో తాగునీటికి సరఫరా చేసే పథకాలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేదని అన్నారు. అవసరమైన చోట చేతి పంపుల మరమ్మత్తుతో పాటు అత్యవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నామని, తాగునీటిపై ఎప్పటికప్పుడు మున్సిపల్ కమీషనర్లు, ఎంపీడీఓలో సమీక్షిస్తున్నామని తెలిపారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులు, మిషన్ భగీరథ, అధికారులతో యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, తాగునీటిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ముందుగా ధాన్యం కొనుగోలుపై సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై వివరిస్తూ 2023-24 యాసంగిలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు గాను, జిల్లా వ్యాప్తంగా 370 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, 5 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్‌కు రావచ్చని అంచనా వేసినట్లు తెలిపారు. 2023 వానాకలం కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) మిల్లింగ్‌కు సంబంధించిన రైస్ మిల్లర్లతో తరుచూ సమావేశాలు నిర్వహిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్దేశించిన సమయంలో సీఎంఆర్‌ను పూర్తి చేస్తామని వెల్లడించారు.

మిగతా 2లో

# ఓటు హక్కు వినియోగం పై 5కె ప్రారంభించిన కలెక్టర్

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

## మీ భవిష్యత్తు బాగుండాలంటే నైతిక ఓటు వేసి మంచి నాయకున్ని ఎన్నకోండి

## జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన






*నల్గొండ జిల్లా బ్యూరో*

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం మనదే అని, కుల, మత, లింగ భేదం లేకుండా రాజ్యాంగం అందరికీ సమానంగా ఓటు హకును కల్పించిందని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. ఓటు అనే ఆయుధం ద్వారా మంచి నాయకున్ని ఎన్నుకుంటే భవిష్యత్తు బాగుంటుందన్నారు. ఫలాన వారికి వేయాలని ఎవరో చెప్తే మీరు ఓటు వేయొద్దని, మీ ఆత్మ సాక్షిగా నైతిక ఓటు వేయాలని ఆమె పిలుపునిచ్చారు. మంగళవారం ఆమె ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా నల్గొండ పట్టణంలో నైతిక ఓటింగ్‌పై నాగార్జునా కళాశాల మైదానం నుండి స్థానిక గడియారం సెంటర్ వరకు నిర్వహించిన 5కే రన్ జెండాను ఊపి ప్రారంభించారు. అనంతరం ఆమె స్థానిక గడియారం సెంటర్‌లో మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఈ ఎన్నికలలో 85 సంవత్సరాలు నిండిన ఓటర్లకు, దివ్యాంగ ఓటర్లకు హోమ్ ఓటింగ్ సదుపాయం కల్పించిందని, హోమ్ ఓటింగ్ వేయాలంటే ఓటర్లు ఫామ్ -12 డి ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని, లేదా సాక్ష్యం యాప్ ద్వారా ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులు అంగన్వాడీ టీచర్లు, ఆర్పీలు, పంచాయతీ కార్యదర్శులు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, పోలీసులు, వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్న ఈ 5కె రన్ అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, డిఎస్పీ కె.శివరాం రెడ్డి, జెడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్డీవో పీడి నాగారెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు డాకర్టర్ పుల్లారావు, డిఎస్‌డివో, వివిధ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనకు వందరోజులు ప్రజా నాయకునికి 100ప్రశ్నలు

## - ఇది దొరల పాలన కాదు ప్రజా పాలన - ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : అనే అంశంతో భువనగిరిలోని న్యూ దిప్తి హోటల్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ప్రజలకు ప్రభుత్వనికి వారదిగ ఉన్న మీడియా మిత్రుల నుండి సుమారు 117 ప్రశ్నలు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని అడిగారు. ఈ మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడిన అంశాలు. 100రోజుల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి నివేదన పై భువనగిరి సమీపంలోని న్యూ దీప్తి హోటల్ లో ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మీడియా సమావేశం నిర్వహించారు. ఈ మీడియా సమావేశంలో ఆలేరు నియోజకవర్గలోని అన్ని మండలాల మీడియా ప్రతి నిధులు పాల్గొన్నారు. ఆలేరు నియోజకవర్గంలో జాతీయ గ్రామీణ

మిగతా 2లో

# మొదటి ర్యాండమైజేషన్ పూర్తి

*నల్గొండ జిల్లా బ్యూరో*

లోక్‌సభ ఎన్నికల నిర్వహణలో భాగంగా మంగళవారం పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన తెలిపారు. మంగళవారం ఆమె జిలా కలెక్టర్ కార్యాలయంలోని తన గదిలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియకు అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి గణపతి రావు, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్బిఓ నాగిరెడ్డి, డిఈఓ భిక్షపతి తదితరులు హాజరయ్యారు.



సూర్య

27-03-2024 బుధవారం

# ప్రజాపాలనకు వందరోజులు

# ప్రజా నాయకునికి 100ప్రశ్నలు

(మొదటిపేజీ తరువాయి)

ఉపాధి పథకం కింద 11 కోట్ల 39 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించి సీసీ రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగింది. ఆలేరు నియోజకవర్గంలో 15 కోట్లతో కొలనుపాక వయా జైన్ టెంపుల్ నుండి బచ్చన్నపేట డబుల్ లైన్ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది. ఆలేరు పట్టణంలోని 3.5 కోట్లతో కొలనుపాక రైల్వే అండర్ బ్రిడ్జి పనులు పై ప్రత్యేక చొరవ తీసుకొని వేగవంతం చేయడం జరిగింది. డిఎంఎఫ్ 2 ద్వారా రెండు కోట్ల 36 లక్షల రూపాయలతో నియోజకవర్గంలోని పలు గ్రామాలకు అంగన్వాడీ కేంద్రాలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లను మంజూరు చేసి నిర్మాణాలు ప్రారంభించడం జరిగింది. ఎస్‌డిఎఫ్ నిధుల కింద కోటి 80 లక్షల రూపాయలతో నియోజకవర్గంలోని గ్రామాలకి మంచినీటి సరఫరా లో ఇబ్బందులు లేకుండా కొత్త బోర్లు, మోటర్లు, మంచినీటి పైప్‌లైన్‌లు మంజూరు చేయడం జరిగింది. ఎస్‌డిఎఫ్ నిధుల ద్వారా 10 లక్షల రూపాయలతో రాజాపేట మండలం రఘునాథపురం, బసంతపూర్ గ్రామాలలో ఇండ్ల పై నుండి వెళ్తూ గ్రామ ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్న కరెంట్ లైన్లను మార్పించడానికి నిధులను మంజూరు చేయడం జరిగింది. బొమ్మలరామారం మండల ప్రజల చిరకాల కోరిక, ఎన్నో సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న జగదేవపూర్ పిడబ్ల్యు రోడ్డు నుండి చీకటిమామిడి వయా వడపర్తి ఆర్ అండ్ బి డబుల్ లైన్ రోడ్డును 18 కోట్లతో మంజూరు చేసి పనులు ప్రారంభించడం జరిగింది. తుర్కపల్లి మండలంలో ఎస్టీ ఎస్డీఎఫ్ నిధుల కింద 3 కోట్లతో జంగారెడ్డి కుంట తండా నుండి గుజ్జవానికుంట తండా మరియు పొట్టి మరి తండా నుండి నాగాయపల్లి వరకు బీటీ రోడ్డు పనులు మంజూరు చేయించి శంకుస్థాపన చేయడం జరిగింది. మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయడానికి స్థల సేకరణ పనులు వేగవంతం చేయవలసిందిగా అధికారులను ఆదేశించడం జరిగింది. అదేవిధంగా తాత్కాలికంగా భువనగిరి పాత కలెక్టరేట్లో మెడికల్ కాలేజి నిర్వహించడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది. ఆలేరు నియోజకవర్గంలో 10 కోట్ల నిధులతో చెక్ డ్యాములు కట్టడానికి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించడానికి ఏర్పాటు చేయడం జరిగింది. బొమ్మలరామారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు 20 కోట్లకు ప్రతిపాదనలు పంపగా, వాటికి ఆమోదం లభించింది త్వరలో ఆ పనులు ప్రారంభం కాబోతున్నాయి. బొమ్మలరామారం మండల ప్రజల చిరకాల కోరిక, ఎన్నో సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న జగదేవపూర్ పిడబ్ల్యు రోడ్డు చీకటిమామిడి వయా వడపర్తి ఆర్ అండ్ బి డబుల్ లైన్ రోడ్డును 18 కోట్లతో మంజూరు చేసి పనులు ప్రారంభించడం జరిగింది. తుర్కపల్లి మండలంలో ఎస్టీ ఎస్డీఎఫ్ నిధుల కింద 3 కోట్లతో జంగారెడ్డి కుంట తండా నుండి గుజ్జవానికుంట తండా మరియు పొట్టి మరి తండా నుండి నాగాయపల్లి వరకు బీటీ రోడ్డు పనులు మంజూరు చేయించి శంకుస్థాపన చేయడం జరిగింది. మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయడానికి స్థల సేకరణ పనులు వేగవంతం చేయవలసిందిగా అధికారులను ఆదేశించడం జరిగింది. అదేవిధంగా తాత్కాలికంగా భువనగిరి పాత కలెక్టరేట్లో మెడికల్ కాలేజి నిర్వహించడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది. ఆలేరు నియోజకవర్గంలో 10 కోట్ల నిధులతో చెక్ డాములు కట్టడానికి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించడానికి ఏర్పాటు చేయడం జరిగింది. బొమ్మలరామారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు 20 కోట్లకు ప్రతిపాదనలు పంపగా, వాటికి ఆమోదం లభించింది త్వరలో ఆ పనులు ప్రారంభం కాబోతున్నాయి. యాదగిరిగుట్టలో రోడ్డు విస్తరణలో షాపులు కోల్పోయిన బాధితులకు 185 మందికి కొండ కింద షాపులు కట్టి వాటికి పట్టా సర్టిఫికెట్లు ప్రదానం చేసి ప్రారంభించడం జరిగింది.ఆలేరు నియోజకవర్గ పరిధిలో 50 కోట్లతో పంచాయతీరాజ్ రోడ్లకు ప్రపోజల్స్ తయారు చేసి పంపడం జరిగింది. అదేవిధంగా 120 కోట్లతో శాఖకు చెందిన రోడ్లు ప్రపోసల్స్ పంపించడం జరిగింది. నిధుల కింద తుర్కపల్లి మండలంలో ధర్మారం టు బిలియా తండా వయా కాశర్ల గడ్డ తండా రోడ్డుని రెండున్నర కోట్లతో ప్రతిపాదనలు పంపించడం జరిగింది.ఆలేరు నియోజకవర్గంలో తుర్కపల్లి మండలంలో మంచిరోని మామిల్లు, దయంబడ్డ తండా, ఆత్మకూరు మండలంలోని మోదుగుకుంట గ్రామంలో, రాజాపేట మండలం పుట్టగూడెం తండాలో సెల్ఫోన్ సిగ్నల్స్ లేక ప్రజల ఇబ్బందులను గమనించి ప్రత్యేకంగా సంబంధిత అధికారులతో మాట్లాడి టవర్స్ వేయడానికి అనుమతులు తీసుకురావడం జరిగింది.గత 100 రోజుల ప్రజా పాలనలో ఆలేరు నియోజకవర్గం లోని 112 గ్రామాలు పర్యటించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగింది. మీడియా మిత్రులు ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా గంజాయిని నిర్మూలన చేపట్టాలని కోరగా పోలీస్ అధికారులతో మాట్లాడి ఎక్కడ కూడా గంజాయి లేకుండా చర్యలు చేపట్టేందుకు ఆదేశాలు ఇస్తామన్నారు. మీడియా మిత్రులకు వారి వారి మండలాల్లో రెవెన్యూ అధికారుల తో మాట్లాడి ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఎలక్షన్ కోడ్ అంతనరం నియోజకవర్గ వ్యాప్తంగా పల్లెనిద్ర చేసి ప్రజల సమస్యలు తెలుస్కుంటానని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణాలను నిర్మూలిస్తామని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, జిల్లా నాయకుడు సంజీవరెడ్డి, మధుసూదన్, జడ్పిటిసి నరేందర్ గుప్తా, అశోక్ ఎంపీపీ, కానుగు బాలరాజ్, ఆలేరు నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### తెలంగాణ దళిత సంక్షేమ సంఘం

# మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడిగా జీడిమడ్ల సునీల్ సులేమాన్



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ దళిత సంక్షేమ సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడిగా జీడిమడ్ల సునీల్ సులేమాన్ ఎన్నికయ్యారు. మంగళవారం మండల కేంద్రంలోని సత్య ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర వర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు గుర్రాల పరమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దళితులందరూ ఐక్యంగా ఉండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాలని సూచించారు అనంతరం తెలంగాణ దళిత సంక్షేమ సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడిగా జీడిమడ్ల సునీల్ సులేమాన్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉబ్బపల్లి కాశయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నేరటి మల్లేష్, జిల్లా అధ్యక్షులు పోలే రవి, ఎమ్మార్పీఎస్ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు అశోక్, సాగర్ నియోజకవర్గ ఇన్చార్జి, లింగాల ప్రభాకర్, ప్రవీణ్, జిల్లా, మండల, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్



చౌటుప్పల్ మేజర్ న్యూస్ః రానున్న పార్లమెంట్ ఎన్నికలలో భువనగిరి నుంచి పోటీ చేస్తున్న పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని బిజెపీ జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ తెలిపారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని తంగడపల్లి గ్రామం నుంచి బిజెఇపి పార్టీ బూత్ అధ్యక్షులుగా ఎన్నికైన బాజాపా నాయకులు అందరూ కలిసి మంగళవారం బిజెపీ జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, మున్సిపల్ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, పార్లమెంట్ ఎస్సీ మోర్చా సహాయ ఇంఛార్జీ ఉబ్బు బుచ్చయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, తంగడపల్లి శక్తి కేంద్రం ఇంఛార్జీ జిల్లా నాయకులు ఆలే చిరంజీవిలకు పుష్పగుచ్ఛ అందించి శాలువాతో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త గడపగడపకు తిరిగి ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అందించిన పథకాలను వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసే విధంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉపాధ్యక్షులు గట్టు మొగులయ్య, కార్యవర్గ సభ్యులు కొండూరి దుర్గయ్య, 49 భూత అధ్యక్షులు బాలమోని శ్రీశైలం, 52వ బూత్ అధ్యక్షులు సిలువేరు సురేష్, 53వ బూత్ అధ్యక్షులు కందుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లాలో తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకుంటున్నాం

(మొదటిపేజీ తరువాయి)

ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచందర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, డిఆర్డీఓ నాగిరెడ్డి, జెడ్పి సీఈఓ రేణుకరణ్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మురళి, మిషన్ భగీరథ ఎస్ఈ వెంకటేశ్వర్లు హాజరయ్యారు.

# మొదటి ర్యాండమైజేషన్ పూర్తి

### అసెంబ్లీ సెగ్మెంట్‌లో పి.ఓ., ఏ.పి.ఓలు శిక్షణ అందించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్



చివ్వెంల మేజర్ న్యూస్ః జిల్లాలో లోక్‌సభా ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో పి.ఓ. ఏ.పి.ఓల మొదటి ర్యాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్‌హాల్‌లో లోక్‌సభ ఎన్నికల సందర్భంగా పి.ఓ. ఏ.పి.ఓల మొదటి ర్యాండమైజేషన్ పూర్తి కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌బి.ఎస్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా పి.ఓ, ఏ.పి.ఓ లకు ఎన్నికల నిర్వహణ, విదివిధానాలపై మాస్టర్ ట్రైనర్స్‌తో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహణకు 5664 మంది సిబ్బందిని ఎంపిక చేయడం జరిగిందని అలాగే ర్యాండమైజేషన్‌ను మరో రెండు దఫాలుగా చేపట్టడం జరుగుతుందని అన్నారు. అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏర్పాటు చేయనున్న శిక్షణ కార్యక్రమాల్లో పి.ఓ., ఏ.పి.ఓలు తప్పక హాజరు అయ్యేవిధంగా ఆయా నియోజక అధికారులు చర్యలు తీసుకోవాలని ఆ దిశగా ఏర్పాట్లను చేపట్టాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సి.ఈ.ఓ. అప్పారావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు, శ్రీనివాస రాజు, ఏ.ఓ. సుదర్శన్ రెడ్డి, నరేందర్, ఇడిఎం గఫర్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సంతాన వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం

### ఆలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు, సంధ్య మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ గురవమ్మ





కోదాడ, మేజర్ న్యూస్ : తొగర్రాయి గ్రామంలోని శ్రీ సంతాన వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు విష్ణువర్ధనా చార్యులు, రాకేష్ శర్మ తదితరుల ఆధ్వర్యంలో వేడుకలు జరిపించారు. భారీగా అన్నదానం నిర్వహించారు. ఆలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు, సంధ్య, ఆలయ ధర్మకర్తలు యాదా శ్రీనివాసరావు జ్యోతి, మాజీ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ గురవమ్మ, ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, శ్రీధర్, సురేష్, భక్తులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ ఎక్సైజ్ సిబ్బంది దాడులు

## సారా స్వాధీనం, పలువురి అరెస్ట్





మేళ్లచెరువు, మేజర్‌న్యూస్ ః ఎన్నికల కోడ్ దృష్ట్యా హుజూర్‌నగర్ ఎక్సైజ్ సిబ్బంది మేళ్లచెరువు, చింతలపాలెం, మట్టంపల్లి మండలాల్లో నిర్వహించిన దాడులలో ఒక ద్విచక్ర వాహనంతో పాటు సారా స్వాధీనం చేసుకొని పలువురిని అరెస్ట్ చేయడం జరిగింది. చింతలపాలెం మండలం ఎర్రకుంట తండాకు చెందిన అంగోతు గోపి, పద్యప్రసాద్‌లు రఘునాథ పాలెంకు 6 లీటర్ల సారా తరలిస్తుండగా సారాతో పాటు హీరో స్ప్లెండర్ బండిని సీజ్ చేయడం జరిగింది. చింతలపాలెం మండలం ఎర్రకుంటా తండాకి చెందిన గుగులోతు రమేష్ ఇంటి నుండి 5 లీటర్ల సారా, 200 కిలలో బెల్లంతో పాటు 800 లీటర్ల బెల్లం వాష్‌ను స్వాధీనం చేసుకొని ఆ వ్యక్తిపై కేసు నమోదు చేయడమైనది. ఇట్టి దాడులలో ఎస్సైలు, జగన్మోహన్‌రెడ్డి, దివ్య, సిబ్బంది నాగరాజు, రుక్మరెడ్డి, నరేష్, ధనుంజయ్‌లు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు గన్ని బ్యాగులు దగ్ధం

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : ప్రమాదవశాత్తు గన్ని బ్యాగులు దగ్ధమైన సంఘటన మంగళవారం మండల పరిధిలోని జూలూరు గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే జూలూరు పిఎసిఎస్ కు సంబంధించిన 7000 గన్ని బ్యాగులను రైతు వేదిక పక్కన ఉన్న ధాన్యం మార్కెట్లోని షెడ్డులో గత సంవత్సరానికి చెందిన గన్ని బ్యాగులు నిల్వ ఉండగా సోమవారం సాయంత్రం ఐదు గంటలకు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరగడంతో పూర్తిగా కాలిపోయాయి. ప్రమాదం జరిగిన స్థలం ఊరు చివరన ఉండడంతో ఎవరు గమనించలేకపోయారు. అటుగా వెళుతున్న వ్యక్తి చూసి పిఎస్ఎస్ సిబ్బందికి సమాచారం అందించడంతో వారు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఆపే ప్రయత్నించగా అప్పటికే పూర్తిగా కాలిపోయాయని తెలిపారు. సుమారు వీటి విలువ 3 లక్షల రూపాయలు పైగా ఉంటుందని వారు తెలిపారు.



# బైక్ అదుపు తప్పి యువకుడు మృతి ఒకరికి గాయాలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : బైక్ అదుపు తప్పి యువకుడు మృతి చెందగా ఒకరికి గాయాలు అయిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి తీరుపారి స్వామి యాదవ్ (20), తన బైక్ మీద మునుగోడు నుండి ఎలగలగూడెం గ్రామానికి వెళుతూ బైక్ సెల్ఫ్ డ్రైవ్ చేయగా అదుపు తప్పి జక్కలవారి గూడెం గ్రామ శివారులో రోడ్డు ప్రక్కన గుంటలో పడగా తీవ్ర గాయాలు అయి వెంటనే మృతి చెందాడు. అదే బైక్ మీద వెనుక ఉన్న దాం కిరణ్‌కు గాయాలు అయినాయి అని తెలిపారు. మృతుడు స్వామి తండ్రి బిక్షం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# నూతన వధూవరులను ఆశ్వీరదించిన మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



అడవిదేవుపల్లి మేజర్ న్యూస్ః మండలంలోని హాము తండాకు చెందిన కర్ర లచ్చు నీలాల కుమార్తె పుష్పలత రమేష్‌ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశ్వీరదించిన మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి. అనతరం అడవిదేవులపల్లి మండల ఉల్సా పాలెం గ్రామంలో నూతనంగా నిర్మించినటువంటి ఎల్లమ్మ తల్లి దేవాలయంలో పూజలు నిర్వహించడం జరిగింది. వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ మండల పార్టీ అధ్యక్షులు రమావత్ బాలునాయక్, నాగు నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వర రావు, మునుకూరి పసుపులేటి అజయ్ సతీష్ రెడ్డి, మోతీలాల్ ముసలయ్య, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# తుమ్మలపల్లిలో ఘనంగా శ్రీ రామలింగేశ్వర స్వామి రథోత్సవం



చండూర్ మేజర్ న్యూస్ః మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి జాతరలో భాగంగా మంగళవారం భక్తుల నడుమ భక్తి శ్రద్దలతో రథం తాడును ముందుకు లాగుతూ రథోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళలు నివాళులతో వచ్చి టెంకాయలు కొట్టి స్వామి వారి తీర్థ ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆయల చైర్మన్ గ జ్జల కృష్ణారెడ్డి, ఆలయ అర్చకులు కారువంగ నరసింహ శర్మ, తిరుపతయ్య శర్మ, శంకర శర్మ, గిరి ప్రసాద్ శర్మ, హరి ప్రసాద్ శర్మ, పాలకమండలి సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, మహిళ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# టెట్ ఫీజు వెంటనే తగ్గించాలి


## తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు



హుజూర్‌నగర్ మేజర్ న్యూస్ః టెట్ అప్లికేషన్ ఫీజులు భారీగా పెంచడం చాలా బాధాకరమని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్ అన్నారు. గత సంవత్సరం రెండు పేపర్లు కలిసి 300 నిర్ణయించారు. ఇటీవల 1000 రూపాయలకు పెంచడంతో ఇప్పటికే నిరుద్యోగులు ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి టెట్ ఫీజ్‌ను తగ్గించాలని డిమాండ్ చేశారు.

# 37వ రోజుకు చేరిన క్రైస్తవుల ఉపవాస దీక్షలు

## నయానగర్ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ వి ఏసయ్య





కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : నయానగర్ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ వి ఏసయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రైస్తవుల ఉపవాస దీక్షలు 37వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దేశ ప్రజలకు నీటి కొరత తీరాలని, రైతుల బాధలు తొలగాలని ప్రత్యేకంగా ప్రార్థించారు. గుడ్ ఫ్రైడే వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ప్రార్థనలకు హాజరైన భక్తులు సంఘ కాపరి ఏసయ్యను అభినందించారు. క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

# కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు



మోత్కూర్ మేజర్ న్యూస్ః టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని మోత్కూరు యూత్ కాంగ్రెస్ నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్, పల్లపు సమ్మయ్య, పులిపలుపుల లెనిన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అవిశెట్టి కిరణ్ కుమార్, సుంకిశాల అనిల్, యూత్ కాంగ్రెస్ ఆర్టీఐ మండల అధ్యక్షుడు అన్నెపు పవన్, రాంపాక పరశురాములు, పల్లపు శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్ 13వ వర్ధంతి వేడుకలు



దేవరకొండ, మేజర్‌న్యూస్ : మండలంలోని తాటికోల్ గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ గౌడ గీత సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో 13వ వర్దంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలంగాణ గౌడ గీత సంఘాల సమన్వయ కమిటీ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి సత్కరించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా తెలంగాణ గౌడ గీతా సంఘాల సమన్వయ కమిటీ జిల్లా చైర్మన్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కమ్యూనిస్టు వాదిగా, స్వాతంత్ర్య సమరయోధులు, ఎంపీగా గీతా పని వారి సంఘాన్ని ఏర్పాటు చేసి గల్లీ నుంచి ఢిల్లీ వరకు గౌడన్నల యొక్క కల్లు వృత్తిదారుల సమస్యలపై పోరాటం చేసి సమస్యలను సాధించినటువంటి గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయననను ఆదర్శంగా తీసుకొని బహుజనులు అందరూ ఏకమై ఉద్యమించి తమ సమస్యలు సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చలమల విజయ్ గౌడ్, పల్చ కాటన్ గౌడ్, జూలూరి రేణు గూడ్, పల్చ లాలయ్య గౌడ్, పల్చ వీరయ్య గౌడ్, జూలూరి ఆంజనేయులు గౌడ్, కుంభం బాలచందర్ గౌడ్, పల్చ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

**రామన్నపేట :** మండల కేంద్రంలో గీతా పనివారుల సంఘం జాతీయ నాయకుడు



తెలంగాణ సాయుధ పోరాట సమరయోధుడు బొమ్మగూని ధర్మబిక్షం 13వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ధర్మబిక్షం చిత్ర పాటనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ, గీత పనివారల సంఘం జిల్లా నాయకులు మల్లయ్య, మండల నాయకులు గంగాపురం వెంకటయ్య, సీనియర్ వీరమళ్ళ వెంకటయ్య, ముత్తయ్య, లగ్గోని యాదయ్య, గంగాపురం యాదయ్య, బావండ్లపల్లి బాలరాజు, భూపతి నరసింహ, చెరుకు శివరాజ్, కోనూరు సుధాకర్, వివీరమళ్ళ లక్ష్మీనారాయణ, కూనూరి నరసింహ, నోముల వెంకటేష్, గంగాపురం యాదగిరి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** స్వాతంత్ర్య సమరయోధుడు మాజీ లోక్‌సభ సభ్యులు



బొమ్మగాని ధర్మ బిక్షం గౌడ్ 13వ వర్ధంతిని మంగళవారము జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా కార్యదర్శి కొయ్యడ నరసింహ గౌడ్, మండల గౌడ సంఘం అధ్యక్షులు గుణిగంటి మల్లేష్ గౌడ్, గౌడ సంఘం ఉపాధ్యక్షులు తండ వెంకటేష్ గౌడ్, మాజీ గౌడ యువజన సంఘం అధ్యక్షులు బొడిగె లింగం గౌడ్, ఆర్జిపిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు గుణిగంటి రమేష్ గౌడ్, గౌడ యువజన సంఘం అధ్యక్షులు ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ ,మాజీ గౌడ యువజన సంఘం కార్యదర్శి తంతరపల్లి శ్రీనివాస్ గౌడ్, గౌడ యువజన సంఘం నాయకులు వేముల సుమన్ గౌడ్, మక్తాల జగన్ గౌడ్, తన్నీరు ధీరజ్ గౌడ్, వంగూరి పాండు, కొట్టం వేమన్ రెడ్డి, చంద్రయ్య పాల్గొన్నారు.

**మునుగోడు :** స్వాతంత్ర్య సమర యోధులు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట



యోధుడు, నల్లగొండ మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మబిక్షం గౌడ్ 13వ వర్ధంతి వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ అయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పొలగోని సైదులు గౌడ్, నక్రేకంటి యాదయ్య, పంతంగి స్వామి, మాదగోని నరేందర్ గౌడ్, జాజుల స్వామి గౌడ్, కాట వెంకన్న గౌడ్, ఐతగోని విజయ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, ఎంపీగా



రెండుసార్లు ఎమ్మెల్యేగా, మూడుసార్లు గీత వృత్తిని రక్షించడానికి తన జీవితమంతా త్యాగాలుగా మార్చి గీత వృత్తిని రక్షించడంలో అగ్రభాగంలో ఉన్నటువంటి బొమ్మగాని ధర్మ బిక్షం 13వ వర్ధంతి వేడుకలను మంగళ వారం మునుగోడు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకులను కలుపుకొని ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ గురుజ రామచంద్రం, బొలుగురి నరసింహలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల కోసం ప్రత్యేకమైన బడ్జెట్ ప్రవేశపెట్టి గీత కార్మికులు తెస్తున్నటువంటి కల్లుని శీతలాపానీయంగా మార్చాలి అని వారన్నారు. పెప్సీ, తంసప్, కోకాకోలా మాదిరిగా కల్తీ లేని స్వచ్ఛమైన శీతల పానీయంగా ప్రజలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, సహాయ కార్యదర్శి బండమీది ఏఐటియుసి అధ్యక్షులు దుబ్బ ఎండి జానీమియా బజా చిరంజీవి డాక్టర్ వెంకన్న, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సహాయ కార్యదర్శిలు బండారు శంకర్, పులకర అందుగుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** నమ్మిన సిద్దాంతం కోసం కట్టుబడి, పీడిత ప్రజల విముక్తి లక్ష్యంగా



పోరాటం నడిపిన వ్యక్తి బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్ అని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్ 13వ వర్ధంతి సందర్భంగా మంగళవారం చౌటుప్పల్ మండల పార్టీ కార్యాలయంలో సిపిఐ మండల పార్టీ నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్లె శేఖర్ రెడ్డి మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం నైజాం నావాబుని ఎదిరించి తెలంగాణను విముక్తి చేయడంలో ధర్మం భిక్షంగౌడ్ పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడుత రామలింగం, కొండూరు వెంకటేశం, బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు, భిక్షపతి, నరసింహ, దాసరి యాదయ్య, దాసరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**మోత్కూర్ :** స్వాతంత్ర్య సమరయోధులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మోత్కూరులో బీసీ రిజర్వేషన్ సాధన సమితి, సిపిఐ ఆధ్వర్యంలో వేరువేరుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మభిక్షం తన చిన్నతనం నుండే ఉద్యమాల





లక్షణాలు అలవర్చుకొని 2 సార్లు ఎంపీ, ఎమ్మెల్యేగా ఎన్నికై పేద ప్రజల కోసం చట్ట సభలలో గల్లీ నుండి ఢిల్లీ దాకా తన వాణి వినింపిచారని ఆయన సేవలను కొనియాడారు. గీతా పనివారల సంఘాన్ని స్థాపించి గీతా పనివాళ్లకు అనేక సంక్షేమ పథకాలు అందించాలని ప్రభుత్వంతో పోరాడి సాధించిన మహా వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చేడే చంద్రయ్య, గీతాపనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య, వెంకట్, మల్లేష్, లక్ష్మీ నర్సయ్య, బీసీ సంఘం నాయకులు పంగ యాదగిరి, కోమటి అనిల్, దొంతోజు నవీన్, ఏ. రవి, నర్సింహ్మా, తదితరులు పాల్గొన్నారు.

**తిరుమలగిరి మున్సిపాలిటీ :** తిరుమలగిరి చౌరస్తాలో సిపిఐ ఆధ్వర్యంలో కామ్రెడ్



బొమ్మగాని ధర్మభిక్షం 13వ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యులు యాదగరి మాట్లాడారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, కల్లుగీత పరివారం జాతీయ అధ్యక్షుడిగా, రాష్ట్ర ప్రజా నాయకుడిగా కామ్రెడ్ బొమ్మగాని ధర్మభిక్షం ప్రజలలో స్థిర స్థానం సంపాదించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి తిపిరాల శ్రీకాంత్, సామాజిక తెలంగాణ అధ్యక్షుడు కొత్తగట్టు మల్లయ్య, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభు, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు ఫయాజ్, జంబు రాష్ట్ర నాయకులు పత్తేపురం యాదగిరి, రాము గౌడ్, సిపిఐ నాయకులు కనుక అశోక్, ముత్యాల యాకస్వామి, బోండ్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** ప్రజల మనిషిగా సామన్య జీవితం గడిపిన ధర్మ భిక్షం అందరికి ఆదర్శప్రాయుడని గౌడ సంఘం అధ్యక్షులు చింతకింది అంజయ్య గౌడ్ అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గౌడ సంఘం కార్యాలయంలో మంగళవారం తెలంగాణ సాయుధ పోరట యోధులు, కల్లుగీత కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన బొమ్మగాని ధర్మభిక్షం 13వ వర్ధంతి వేడుకలను గౌడ సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పాల్గొని వారి చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు చింతకింది అంజయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి తొర్పునూరు వెంకటేష్ గౌడ్, మాజీ అధ్యక్షుడు భత్తుల లక్ష్మీ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, మాజీ గ్రంథాలయ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, 10వ వార్డు కౌన్సిలర్ అరుణ బాలకృష్ణ గౌడ్, మునుకుంట్ల జంగయ్య గౌడ్, కాసుల వెంకటేష్ గౌడ్చ ఉష్కాగుల నాగరాజు గౌడ్, పాలకూరి స్వామి గౌడ్, చెరుకు శివ గౌడ్, చెరుకు సత్యనారాయణ గౌడ్, వర్యాల రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# ఆవిష్కర్త సినిమా పోస్టర్ విడుదల



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : అవని క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్న "ఆవిష్కర్త" సినిమా పోస్టర్‌ను మంగళవారం ప్రముఖ సినీ దర్శకులు శేఖర్ సూరి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సినిమా ప్రేక్షకుల ఆదరాభిమానాలు పొందాలని ఆశీర్వదించారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబందించిన మొదటి పాటను విడుదల చేస్తామని డైరెక్టర్ భోగ ప్రవీణ్ కుమార్, చిత్ర బృందం ప్రకటించింది. ఈ కార్యక్రమంలో అవని క్రియేషన్స్ సాత్విక ప్రవీణ్, నిర్మాత రుద్ర నవీన, కెమెరామెన్ ఉపేంద్ర సూరపల్లి, మ్యూజిక్ డైరెక్టర్ విజయ్ కురాకుల, ఈ సినిమా నటీనటులు రామ్ నూకల, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ నాయకులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని చోల్లేడు గ్రామానికి చెందిన ముడిగ చిన్న నర్సింహ సోమవారం అనారోగ్యముతో మరణించినారు. విషయం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ముడిగ చిన్న నర్సింహ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబానికి తక్షణ సహాయముగా రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కర్యక్రమములో గ్రామ శాఖ అధ్యక్షులు బుడిగపాక రవి, మాజీ సర్పంచ్ ముప్ప రవీందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గోదల శంకర్ రెడ్డి, నాయకులు వనం యాదయ్య, వంగూరి అశోక్, కేశగోని మల్లేష్, జనిగల ముత్యాలు, కదిరే లింగస్వామి, వంగూరి కుమార్, వంగూరి శంకరయ్య, కొంక స్వామి, మద్ది పరమేష్, మద్ది మల్లేష్, ముడిగ యాదయ్య, వంగూరి వెంకన్న, వంగూరి నరేష్ పాల్గొన్నారు.

# రెక్కాడితే డొక్కాడని కుటుంబానికి పెద్ద కష్టం

## చికిత్సకు 30 లక్షలు అవుతుందని చెప్పిన వైద్యులు

## చికిత్సకు స్థోమత లేక ఆపన్న హస్తం కోసం ఎదరు చూపు

మునగాల,మేజర్‌న్యూస్:మండల పరిధి లోని బరాఖత్ గూడేం కు చెందిన ట్రాక్టర్ మెకానిక్ నాగయ్య మేస్త్రీ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ కు గురై చావు బతుకుల మధ్య కొట్టు మిట్టాడుతున్నాడు.ప్రస్థుతం హైద్రాబాద్ లోని ఓ ప్రవేటు వైద్యశాల లో చికిత్స పొందుతున్నాడు.చికిత్స కు 30 లక్షల
ఉ ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పడం తో ఆకుంటుంబం చికిత్స కు అంత డబ్బు లేక కుటుంబ పెద్ద ను దక్కించుకునేందుకు నానా ఇబ్బందులు పడుతుంది.దయార్ద హృదయం కలిగిన వారు 7207373781 న ంబర్ కు ఫోన్ ప
ఏ చేయాలని వారు కోరారు.

# హుండీ లెక్కింపులో పాల్గొన్న సిబ్బంది





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం 35రోజుల హుండీ ఆదాయాన్ని కొండక్రింద సత్యనారాయణ స్వామి వ్రత మండప భవనంలో లెక్కించారు ఆలయ అధికారులు. యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి 35 రోజుల హుండీ ఆదాయం రూ.2,85,02,418, బంగారము 425 గ్రాములు, మిశ్రమవెండి 5కిలోల960 గ్రాములు, విదేశీ రూపాయలు అమెరికా - 2,697 డాలర్లు, ఆస్ట్రేలియా -85 డాలర్స్, ఇంగ్లాండ్ - 30 పౌండ్స్, యూఏఈ -20 దిరమ్స్, యూరోప్ -120 యురో, మలేసియా - 24 రింగిట్స్, నేపాల్ - 10 రుపిస్, కెనడా - 35 డాలర్స్ భూటాన్- 5, ఉబ్జేకిస్తాన్ 1000 సొమ్, జార్జియా- 5, ఒమన్ 1/4 రియల్, కతర్ -2 రియల్, సౌదీ అరేబియన్ 27 రియల్ఒమన్ - 100 బైసా ఆలయ ఖజానాకు రావటం జరిగిందని ఆలయ ఈవో భాస్కర్ రావు వెల్లడించారు.వివిధ రకాల కరెన్సీ వచ్చినవి ఈ ప్రక్రియలోఆలయ అధికారులు ఆలయ సిబ్బంది హుండీ లెక్కింపులో పాల్గొన్నారు. ఆలయ ఖజానాకు ఆదాయం.భారీ స్థాయిలో ఆలయవార్షిక బ్రహ్మోత్సవాలు, వరుస సెలవులు, రావటం వల్ల భక్తుల రద్దీ కొనసాగి ఆలయానికి ఖజానాకు ఎక్కువ మొత్తంలో ఆదాయం సమకూరుందని చెప్పవచ్చు.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృాఎస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా పుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే పుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృాఎత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడీస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృాఎద్ధి కోసం కృాఎషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృాఎష్టిలో టీచర్ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు.

ప్రత్యేక చట్టం కావాలి

దేశంలో సమసమాజం రావాలన్నా, కులర హిత సమాజం ఏర్పడాలన్నా, స్త్రీ-పురుషుల మధ్య అంతరాలు తొలగించాలన్నా కులాంతర వివాహాలు చేసుకునే వారికి కొన్ని అవకాశాలు కల్పించాలి. వీరికి రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం కావాలి. ముందు ఆ జంటకు ఆర్థికంగా సహకరించాలి. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. అమ్మాయిలకు ధైర్యం చెప్పాలి. వారి పిల్లలకు అన్నింట్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి. అలాగే భద్రత అనేది కీలకం. కాబట్టి వీరి వివాహాలను రికార్డ్ చేయాలి. అన్నింటి కంటే ముఖ్యంమైనది ఇలాంటి వివాహాల పట్ల సమాజానికి అవగాహన కల్పించాలి.

విధాన నిర్ణయాల్లో
భాగస్వామ్యం

విధాన నిర్ణయాల్లో మహిళలకు భాగస్వామ్యం లేదు. మహిళల సమస్యలంటే సంస్కరణ దృాఎష్టితోనే చూస్తున్నారు. మహిళలకు విధాన నిర్ణయాల్లో ప్రాధాన్యం ఇవ్వకుండా స్త్రీ సమానత్వం సాధ్యం కాదు.

# సిఎంను కలిసిన కేతావత్ కిషన్ నాయక్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు దేవరకొండ నియోజకవర్గానికి చెందిన చింతపల్లి మండల ఎస్టీ సెల్ కాంగ్రెస్ నాయకులు కేతావత్ కిషన్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన కురుమేడు లో మాట్లాడుతూ గిరిజన ముద్దుబిడ్డ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మంత్రి పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరారు. ఇస్లావత్ గోవర్ధన్ ఉన్నారు.

# శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

## ప్రతిరోజు దేవత యాగములు, మహా అన్నదాన ప్రసాద కార్యక్రమాలు

## ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : గోడకొండ్ల, మాల్ వెంకటేశ్వర్‌నగర్ కొండపైన ఉన్న శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు 27వ తేదీ బుధవారం నుండి ఏప్రిల్ 2వ తేదీ మంగళవారం వరకు బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఊరే. లక్ష్మణ్ శ్రీదేవి, మద్దేల కృష్ణ, కే.లక్ష్మమ్మ, నారాయణ చారి, గడ్డం ఆంజనేయులు, పురోహితులు తెలిపారు. ప్రతిరోజు దేవత యాగాలు, మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అదేవిధంగా ఏడు రోజులు వెంకటేశ్వర స్వామి కొండపైన మహా అఖండ జ్వాల దీపం వెలుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. కొండపైన ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం తో పాటు గణపతి దేవాలయం, శివాలయం, హనుమాన్ దేవాలయాలను కలర్లు వేసి సుందరంగా అలంకరిస్తున్నారు. ఏడు రోజుల పాటు ఉత్సవాలు గతంలో కనివిని ఎరుగని రీతిలో వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మణ్ తెలిపారు. ఇట్టి ఉత్సవాలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు, స్థానిక శాసనసభ్యులు, అధికారులు, పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు వస్తున్నట్లు, వారి భద్రతకు చింతపల్లి పోలీసు వారి సహకారం కోరుతున్నామని వారు తెలిపారు. శ్రీవారి దేవాలయం నూతన నిర్మాణం సుమారు 5 కోట్ల రూపాయల వ్యయంతో దాతల సహకారంతో నిర్మిస్తున్నట్లు చైర్మన్ తెలిపారు. 27వ తేదీ బుధవారం లక్ష్మీ గణపతి హోమం, 28వ తేదీ గురువారం ఉదయము సుదర్శన హోమం సాయంత్రం శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం, 29వ తేదీ శుక్రవారం లక్ష్మీ నరసింహ మూలమంత్ర హోమం, 30వ తేదీ శనివారం ఉదయము మండపారాధనలు ఉదయం ఎనిమిది గంటలకు రథోత్సవం పెద్దతేరు సాయంత్రం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం,31 వ తేదీ ఆదివారము శ్రీరామ తారక ,మన్య పాశుపత హోమం, సాయంత్రం 6:30కు శ్రీ వెంకటేశ్వర స్వామి తులాభారం, ఏప్రిల్ ఒకటో తేదీ సోమవారం రుద్ర హోమము పంచసూక్త హోమము, సాయంత్రము శ్రీ రుక్మిణి సత్యభామ సహిత వేణుగోపాల స్వామి వారి కళ్యాణం, రెండవ తేదీ మంగళవారం ఆవాహిత హోమం, మూల మంత్ర హోమం, చక్రతీర్థము, మహా పూర్ణాహుతి, చివరి రోజు సాయంత్రం ఉత్సవమూర్తుల ఊరేగింపు శోభయాత్ర ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు. జాతర సందర్భంగా 70 సంవత్సరాలు పైబడిన వారికి వజ్రోత్సవ వేడుక, ఆది దంపతులకు వేదమంత్ర ఆశీర్వచనంతో పట్టు వస్త్రాలతో సత్కరిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వజ్రోత్సవ దాతలు ప్రొద్దుటూరి రవీందర్ రమాదేవి, అధ్యక్షులు హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ పగడాల ముత్తు రాజేశ్వరి, చైర్మన్ మాల్ శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్.

# ధర్మభిక్షం జీవితం ఆదర్శప్రాయం

## సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు



చివ్వెంల మేజర్ న్యూస్ః స్వతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయం అని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం సిపిఐ ఆఫీస్ ధర్మభిక్షం భవనంలో ఆయన 13వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతే నిజాం నవాబు రాక్షస పాలన, రజాకార్లు, భూస్వాములు, జమీందారుల ఆగడాలను అంతమొందించే ఆలోచనలతో లక్షలాది పేద ప్రజల హక్కులను కాపాడాలని వారిని ఎదిరించడానికి గుండె ధైర్యంతో నిరంకుశ పాలన అంతం చేయడానికి ఉద్యమాలు నడిపిన గొప్ప వ్యక్తి బొమ్మగాని ధర్మభిక్షం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అనంతుల మల్లేశ్వరి, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, పట్టణ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్, దోరపల్లి శంకర్, చామల అశోక్ కుమార్, నీల శ్రీనివాస్, గోపగాని రవి, తొగటి మురళి, ఎల్ఐసి వెంకట్‌రెడ్డి, రహీం, వాడపల్లి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం









కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : తమ్మరబండపాలెంలోని శ్రీ స్వయంభు బాలాజీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ముడుంబ వేణుగోపాలాచార్యులు, ముడుంబ వెంకట నర్సింహాచార్యులు, కౌన్సిలర్ సామినేని నరేష్, రాధాకృష్ణమూర్తి, కనగాల శ్రీధర్, కనగాల నారాయణ, సామినేని రమేష్, అధికారులు మహేంద్ర కుమార్, రమేష్, తుమ్మల వెంకట చలపతి, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

# తమ్మర బ్రిడ్జి వద్ద వ్యర్థ పదార్థాలు పారేయకుండా చర్యలు తీసుకోవాలి

## సామాజిక కార్యకర్త సయ్యద్ బషీరుద్దీన్



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : కోదాడ నుంచి ఖమ్మం వెళ్లే మెయిన్ రోడ్డులో తమ్మర బ్రిడ్జి వద్ద ప్రజలు వ్యర్థ పదార్థాలను పారేసి వెళ్తున్నారని సామాజిక కార్యకర్త సయ్యద్ బషీరుద్దీన్ వాపోయారు. దీనితో పరిసర ప్రాంతాల్లో దుర్గంధం వ్యాప్తి చెందుతుందన్నారు. దోమలు, ఈగలతో పరిసర ప్రాంత ప్రజలు అంటువ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యర్థ పదార్థాలు పారేయకుండా చర్యలు తీసుకోవడంతో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటుచేయాలని కోరుతూ ఆయన మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందజేశారు.

# పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఉషారాణి



మోత్కూర్ మేజర్ న్యూస్ః హైదరాబాదు నారాయణగూడలోని పద్మశాలి భవన్ రాజమహల్‌లో మంగళవారం జరిగిన ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా మోత్కూర్‌కు చెందిన రేగోటి ఉషారాణి యాదగిరిని నియమిస్తూ అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి చేతుల మీదుగా నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉషారాణికి పలువురు అభినందనలు తెలిపారు.

# కంట్రోల్ రూం ద్వారా ఎన్నికల అంశాలను పర్యవేక్షించాలి

నల్గొండ జిల్లా బ్యూరో



లోక్‌సభ ఎన్నికల సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీకృత కంట్రోల్ రూమ్ ద్వారా ఎన్నికలకు సంబంధించిన అంశాలను ఎప్పిటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన కంట్రోల్ రూం ఇంఛార్జీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె సమీకృత కంట్రోల్ రూంను ఆకస్మికంగా తనిఖీ చేసి ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి బృందాల తనిఖీలను సీసీటీవి వీడియోల ద్వారా పరిశీలించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డీఏ నాగిరెడ్డి, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతీలాల్, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

### వంశరాజు సంఘం ఆధ్వర్యంలో

# నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతి




రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలో నూతనంగా వంశరాజ్ సంక్షేమ సంఘం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగాభవన నిర్మాణం స్థలం కోసం నకిరేకల్ వేముల వీరేశంకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు, పూస బాలకిషన్ హాజరైనారు. ఆనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు. వంశరాజ్ సంఘం నూతన కమిటీ అధ్యక్షులు శ్యామల సత్తయ్య వంశరాజ్, ఉపాధ్యక్షులు బండారి దుర్గయ్య వంశరాజ్, ప్రధాన కార్యదర్శి ఒంటెద్దు రమేష్ వంశరాజ్, జాయింట్ సెక్రెటరీ చిందం భిక్షం వంశరాజ్, కోశాధికారి శ్యామల నాగరాజ్ వంశరాజ్, వంశ రాజు నాయకులు, ఒంటెద్దు ఆనంద్ వంశరాజ్, శ్యామల గణేష్ వంశరాజ్, చిందం యాదగిరి వంశరాజ్, శ్యామల మహేష్ వంశరాజ్, శ్యామల బుచ్చయ్య వంశరాజ్, ఒంటెద్దు బక్కయ్య వంశరాజ్, మంగయ్య, నరసింహ, మారయ్య, శ్యామలబాలకృష్ణ వంశరాజ్, శ్యామలశ్రీకాంత్ వంశరాజ్, సత్తయ్య వంశరాజ్, బాల మల్లేష్ వంశరాజ్, నాయకులు మిర్యాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలను కలిసిన నల్లగొండ ఎంపి అభ్యర్థి కంచర్ల



నల్గొండ టౌన్, మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థిగా కంచర్ల కృష్ణారెడ్డిని ప్రకటించిన అనంతరం తమ సోదరులు కంచర్ల భూపాల్ రెడ్డితో కలిసి మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావును, కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్‌ను హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిసిన కంచర్ల కృష్ణారెడ్డి.

# సాంఘిక సంక్షేమ పాఠశాలలో బ్యాక్‌లాక్ సీట్లు గడువు పొడగింపు



### అరుణ కుమారి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఉమ్మడి జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరం గాను 6 నుండి9 తరగతి వరకు ఉన్న ఖాళీ సీట్ల భర్తీకి, సిఇఓ పాఠశాలలో 9వ తరగతికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా నల్లగొండ ప్రాంతీయ సమన్వయ అధికారి హెచ్.అరుణకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 30 తేదీవరకు ఈ వెబ్‌సైట్ ద్వారా www.tswreis.ac.in ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోగలరు. వచ్చే నెల 21వ తేదీన ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష నిర్వహించబడును.

# ఆంజనేయ స్వామికి ఆకుపూజ




యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో మంగళవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మండపంలో ఉత్సవ మూర్తులకు అభిషేకించి అర్పించారు. పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగే శ్వరుడిని కొలిచి చర మూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు. మంగళవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 24,65,249.

# ఎండిన పంటకు ఎకరాకు రూ.25000 నష్టపరిహారం ఇవ్వాలి

### తాటికొండ సీతయ్య



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : ప్రాజెక్టుల నుండి నీరు ఇస్తామని చెప్పి పంటలు వేసుకున్నాక కాలువల ద్వారా నీరు ఇవ్వనందున ఎండిన పంటలకు ఎకరాకు 25 వేల రూపాయలు నష్ట పరిహారం రైతులకు ఇవ్వాలమండల టిఆర్ఎస్ అధ్యక్షులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని వెలుగుపల్లి గ్రామశివారులో ఎండిన పంటలను పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతు గత 10సం.రాలలో ఏ ఒక్కనాడు కూడా ఒక గుంట పొలం ఎండకుండా కెసిఆర్ కాపాడాడని అన్నారు. నూత్నంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి అబద్దపు వాగ్ధానాలతో అధికారం పొంది రైతాంగాన్ని మోసం చేసిందని అన్నారు. 2లక్షలు రుణ మాపి, రైతు భరోసా క్వింటాల్ దాన్యానికి 500బోనస్ ఇవన్నీ ఎప్పుడు ఇస్తారో కూడా తెలియని పరిస్థితిలో ప్రజలు, రైతంగం ఆందోళనలో ఉన్నారని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి తగిన శాస్తి జరిగే విధంగా టిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశం టిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండాగాని రాములు గౌడ్, నాయకులు గొపగాని రమేష్, తడకమళ్ల రవి కుమార్, రాములు, మల్లేష్, వెంకన్న, రాములు, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటా

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్

మునుగోడు, మేజర్‌న్యూస్ : ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్ అన్నారు. మంగళవారం మండలంలోని గుండ్లోరిగూడెం గ్రామనికి చెందిన నిరుపేద దళిత కుటుంబానికి చెందిన జంగిలి శ్రవణ్ కుమార్ వివాహానికి తమ వంతు ఆర్ధిక సహాయంగా రూ.10,000 నగదును కుటుంబ సభ్యులకు అందజేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు జంగిలి నాగరాజు, గుండు రవీందర్ గౌడ్, జాల కృష్ణ యాదవ్, జే.వి.గౌడ్, గునగంటి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సుదర్శన హెూమం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం ఆలయ చైర్మన్ అంకం వినోద్ మరియు ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ ఆవరణలో సుదర్శన హెూమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మోటే రజిత రాజు, కాంగ్రెస్ నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి, తడక గౌరీ శంకర్, దేవాలయ ధర్మకర్తలు మోటే మహేష్, చేరాల సుధీర్ కుమార్, వేశాల మురళి, కూరపాటి బాబు, సకినాల నాగయ్య, గుణిగంటి సుభాష్ గౌడ్, పెద్దల ముత్యాలు, సైదుగాని రాములు, బత్తుల బాలాజీ, పోనమోని కావ్య, వంగూరి బాలకృష్ణ, పాపని ముత్యాలు, కుసుమ వెంకటేశం, గోశిక శివకుమార్, జినుకల కుమార్, శ్రీను, చెరుకు శ్రీకాంత్ గౌడ్, జినుకల శ్రీకాంత్, బోడ సత్యనారాయణ, కర్నాటి గణేష్, చేరాల శ్రీకాంత్, కోట మహేందర్ రెడ్డి, చేరాల మహేందర్, దేవాలయ అర్చకులు గిరిదిరాచార్యులు భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గురజాలలో ఘనంగా హోమాలు, మంటపూజలు



శాలిగౌరారం మేజర్ న్యూస్ః శాలిగౌరారం మండలం గురజాల గ్రామంలో శ్రీ విశాలాక్షి సమేత కాశీ విశ్వనాదేశ్వర స్వామి పునఃప్రతిష్ట మహోత్సవంలో భాగంగా 2వ రోజు మంగళవారం మండపం దేవత పూజలు, హోమాలు ఘనంగా నిర్వహించారు. విగ్రహాల కలశ స్థాపనలు, గురుప్రార్థనలు చేపట్టారు. బుధవారం ఉదయం విగ్రహ ప్రతిష్టలు, ధ్వజ స్తంభ ప్రతిష్ట కార్యక్రమాలతో పాటు చైత్ర ఫౌండేషన్ చైర్మన్ యంగలి రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో 3వేల మంది భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పురోహితులు కొడవటికంటి సుబ్రహ్మణ్యశర్మ, కమిటీ సభ్యులు గుండా శ్రీనివాస్, మారం వేణుగోపాల్ రెడ్డి, పొన్నెబోయిన వెంకన్న, నక్క మల్లేష్, కోక యాదయ్య, గూని మల్లయ్య, కమ్మంపాటి వీరయ్య, యల్మకంటి యాదయ్య, ఆలకుంట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్‌లో సంత వేలం పాట



తుంగతుర్తి, మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న సందర్భంలో ఎన్నికల కోడ్ ఉన్న సందర్భంలో తుంగతుర్తి మండల కేంద్రంలోని సంతకు వేలంపాట నిర్వహించడం జరిగింది. జరిగిన వేలంపాట దృశ్యాన్ని డిపిఓ దృష్టికి తీసుకుపోగా, ఎన్నికల కోడ్ ఉన్నందున తక్షణమే రద్దు చేయాలని తెలపడంతో ఎంపీడీవో ఆదేశాల మేరకు తక్షణమే వేలంపాట రద్దు చేశారు. ఏది ఏమైనా తుంగతుర్తి కార్యదర్శి అత్యుత్సాహం ప్రదర్శించడం గమనార్హం. జరిగిన సంఘటనపై జిల్లా కలెక్టర్ పూర్తిస్థాయిలో విచారణ జరపాలని వివిధ రాజకీయ పార్టీ నాయకులు కోరుతున్నారు.